# AQAR 2022 – 23

**7.1.9 Sensitization of students and employees of the Institution to the constitutional obligations: values, rights, duties and responsibilities of citizens.**

04.07.2022

Sri Alluri Sita Rama Raju 125th Birth Anniversary






ంగా అల్లూరి సీతారామరాజు జయంత్యుత్సవాలు

పాత్తూరి లోవ నరశింహరాజు పాల్గొన్నారు. దువ్వలో అల్లూరి సీతారామరాజు జయంతి సంద ర్భంగా ఆయన విగ్రహానికి గ్రామ సర్పంచ్ అద్దా బాబు, ఎంపీపీ రుద్ర ధనరాజు, నాయకులు ...

అలాగే తణుకులోని ఎస్కేఎస్‌డీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అల్లూరి జయంతి కార్యక్రమం నిర్వహిం చారు. కళాశాల చరిత్ర, ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వ ర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కె.వెంకటరావు అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**అల్లూరికి ఘన నివాళి**

అల్లూరి పోరాట స్ఫూర్తితో ఉద్యమిస్తాం

తణుకులో అల్లూరి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న పట్టణ అధ్యక్షుడు సూర్య

సాక్షి Tue, 05 July 2022 https://epaper.sakshi.com/c/69006601

# 11.07.2022

## World Population Day




**తణుకు టౌన్:** పెరిగే జనాభాతో సమస్యలు కూడా పెరిగి దేశ ఆర్థికాభివృద్ధికి ఆటంకం ఏర్పడుతుందని తణుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరరావు చెప్పారు. ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాల ఆర్థిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జనాభా పెరుగుదల అనేక సమస్యలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. అధ్యాపకులు కె వెంకట్రావు, టీ శిరీషా, కే జీవన్ బాబు, విష్ణు వర్ధన్, వీ శివప్రకాష్, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి Tue, 12 July 2022
https://epaper.sakshi.com/

**02.08.2022**

**Felicitation program conducted on the part of Azadi Ka Amrit Mahotsav**






# యువత దేశ సేవలో అంతర్భాగం కావాలి

తణుకు టౌన్: విద్యార్థులు, యువత దేశ సేవలో అంతర్భాగం కావాలని తణుకు పట్టణానికి చెందిన రిటైర్డ్ మేజర్ జనరల్ బొల్లిన వెంకట్రావు చెప్పారు. అజాదికా అమృత్ మహోత్సవాల్లో భాగంగా భారత జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య 146వ జయంతి సందర్భంగా తణుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిలటరీ మాధవరానికి చెందిన మాజీ సైనికులు కెప్టెన్ బీ వీరయ్య, లెఫ్టనెంట్ జీ సుందరరావు, సుబేదార్ డి శ్రీనివాసరావు, హవల్దార్ ఎల్ నాగేశ్వరరావు, సీనియర్ పాత్రికేయులు బెల్లంకొండ బుచ్చిబాబును ఘనంగా సత్కరించారు. జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరరావు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు. తణుకు మండలంలోని పలు గ్రామాల్లోని పాఠశాలలో జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా జతీయ పతాకం ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. తణుకు మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో టీఎస్ మూర్తి, ఇతర కార్యాలయ సిబ్బంది వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెంకట్రాయపురం, పైడిపర్రులు, తేతలి, దువ్వ, వేల్పూరు పాఠశాలలో పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ సంఘం (సేవా స్థంబ్) ఆధ్వర్యంలో మంగళవారం తణుకులో పింగళి వెంకయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బొడ్డు విక్టర్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఉపాధ్యక్షుడు ఎస్ జయరాజు, ఎం గణేశ్వరరావు, ఎంఎస్ సుకుమార్ పాల్గొన్నారు.



తణుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాజీ సైనికులను సత్కరిస్తున్న అధ్యాపకులు, సిబ్బంది

**EENADU PAPER**

# పూర్వ విద్యార్థులకు సన్మానం

**తణుకు, న్యూస్‌టుడే:** కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆజాది కా అమృత్ మహోత్సవంలో భాగంగా స్థానిక చిట్టూరి ఇంద్రయ్య ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆయా రంగాల్లో నిపుణులైన పూర్వ విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విశ్రాంత మేజర్ జనరల్ బొల్లిన వెంకట్రావుతో పాటు మిలిటరీ మాధవరానికి చెందిన విశ్రాంతి సైనికులు కెప్టెన్ బి.వీరయ్య లెఫ్టినెంట్ జి.సుందరరావు, సుబేదర్ డి.శ్రీనివాసరావు, హవాల్‌దార్ ఎల్.నాగేశ్వరరావు, కళాశాల స్టూడెంట్ యూనియన్ మాజీ అధ్యక్షుడు బెల్లంకొండ బుచ్చిబాబులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.వెంకటేశ్వరరావు మాట్లాడారు.

**SAKSHI PAPER**

## 13.08.2022

## Conducted Har Ghar Tiranga Program in the College




**Published some of ur college students opinion in Eenadu News paper**



సమష్టి కృషితోనే సమగ్ర ప్రగతి

యువ గళం

Date : 14/08/2022 EditionName : ANDHRA PRADESH( WEST GODAVARI ) PageNo : 06

**15.08.2022**

## Independence Day Celebrations



**23.08.2022**

**Sri Tanguturi Prakasam Jayanthi**






# 26.08.2022

## National Womens Equality DAY & Mother Terea Birth Anniversary







## 29.09.2022

## Telugu Bhasha Dinotsavam




## 29.08.2022

## National Sports Day



## 05.09.2022

## Teachers Day Celebrations







తణుకు మానవత సంస్థ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తణుకు రోటరీ క్లబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో మానవత సంస్థ అధ్యక్షుడు ఆలపాటి సుబ్బారావు, మాజీ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ కె రాధాపుష్పావతి, శాంతి ర్యాలీ చైర్మన్ గమిని రాంబాబు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ బీ రామలక్ష్మీ, మల్లిన అరుణ సారధి, ఎస్వీ సతీష్ బాబు, ఏ బాలాజీ, విశ్వనాథం, తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో**

తణుకు చిట్టూరి ఇంద్రయ్య మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరరావు, ఇతర అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు. ఎస్‌కెఎస్‌డీ మహిళా కళాశాలలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో సంగీత కళాశాల ప్రిన్సిపాల్ భమిడి కమలాదేవిని సత్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.రామకృష్ణ, కళాశాల కరస్పాండెంట్ చిట్టూరి సత్య ఉషారాణి, జాయింట్ సెక్రటరీ చిట్టూరి వెంకట కృష్ణారావు, ప్రిన్సిపల్ బీహెచ్ హిమబిందు, తదితరులు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తణుకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులను సత్కరించారు.

సాక్షి Tue, 06 September 2022
https://epaper.sakshi.com/c/70010030

## 08.09.2022

## Awareness program on Women Trafficking




## 16.09.2022

## World Ozone Day



## ఓజోన్ పొర పరిరక్షణకు కృషి చేయాలి

**తణుకు టౌన్:** మానవాళికి అవసరమైన ఓజోన్ పొర పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని తణుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరరావు చెప్పారు. శుక్రవారం ప్రపంచ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం సందర్భంగా కళాశాలలో నిర్వహించిన ఈకార్యక్రమానికి ప్రిన్సిపాల్ అధ్యక్షత వహించారు. రిటైర్డ్ అధ్యాపకుడు పీ సూర్యనారాయణరాజు ఓజోన్ పొర ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులకు వ్యాసరచన, పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలను నిర్వహించిన విజేతలకు బహుమతులు అందజేశారు. వైస్ ప్రిన్సిపాల్ సీహెచ్ ఏడుకొండలు, అధ్యాపకులు చంద్రశేఖర్, వెంకటరావు, ప్రదీప్ కుమార్, ప్రతాప్, యానాదిరావు, దుర్గ బేగం, శ్రీనివాసరావు పాల్గొన్నారు. తణుకు వెంకట్రాయపురంలో మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఓజోన్ పరిరక్షణకు సంబంధించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెచ్ఎం పెదపాటి గోపాల కృష్ణ ప్రసాద్, పీసీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సాక్షి
పశ్చిమగోదావరి
Sat, 17 September 202
https://epaper.sakshi

## 02.10.2022

## Ahimsa Dinotsavam






POSTER EXHIBITION ON THE OCCASION OF GANDHI JAYANTI

**07.11.2022**

## Awareness program on Anti-Drug Abuse




# మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**తణుకు టౌన్:** విద్యార్థులు మాదక ద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని తణుకు ఎస్ఈబీ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్ సత్యవతి కోరారు. సోమవారం తణుకులోని చిట్టూరి ఇంద్రయ్య మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్. మహిళా సాధికారిత విభాగాల ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వినియోగంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడతూ విద్యార్థులు, యువత ఒకసారి సరదా కోసం, పార్టీల్లో, పబ్‌లో మాదక ద్రవ్యాలు తీసుకుంటే అదే వ్యవసనంగా మారి జీవితాంతం దాని నుంచి బయట పడలేరని చెప్పారు. ఒకసారి కేసు నమోదైతే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురవుతాయని చెప్పారు. మాదక ద్రవ్యాల వినియోగంపై సమాచారం ఇస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. ఈకార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సీహెచ్ ఏడుకొండలు, ఎస్ఈబీ కానిస్టేబుల్ ఏ ఏసురాజు, కళాశాల అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

Nov 08 ▾ | Tadepalligudem ▾

**14.11.2022**

**Childrens Day**




**19.11.2022**

**Awareness Program on Women Trafficking**




ఆదివారం । 20 । నవంబర్ । 2022 9

# చట్టాలపై విద్యార్థులకు అవగాహన అవసరం

**తణుకు టౌన్:** చట్టాలపై విద్యార్థులకు అవగాహన ఉండాలని, అలాగే సమాజంలో మహిళలు, బాలికలపై జరిగే దాడులు, అక్రమ రవాణా పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని తణుకు స్పెషల్ బ్యూరో ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ ఆర్ సత్యవతి చెప్పారు. శనివారం తణుకులోని ఎస్సీఐఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని మహిళా సాధికారిత, రెడ్ రిబ్బన్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో మహిళలు, బాలికల అక్రమ రవాణాపై నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ సత్యవతి మాట్లాడుతూ మహిళల రక్షణకు ఎన్ని చట్టాలున్నా ఇంకా అనేక చోట్ల మహిళలు అన్యాయాలకు గురవుతున్నారని చెప్పారు. సమాజంలో మహిళలపై జరిగే అన్యాయాలపై అవగాహన కలిగి వుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.వెంకటేశ్వరరావు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ జీ చంద్రశేఖర్, అధ్యాపకులు ఎం రజని, డా.ఎం నాగభూషణ్‌రెడ్డి, ఏ మారుతీదేవి చౌదరి, ఎస్ఈబీ సిబ్బంది పాల్గొన్నారు.

**24.11.2022**

## Conduccted Manava Haram o the eve of Communal Harmony Week



సాక్షి

# మత సామరస్యాన్ని కోరుతూ విద్యార్థుల మానవహారం

తణుకు టౌన్: దేశంలో మత సామరస్యం, సామాజిక సామరస్య పెంపొందించేలా విద్యార్థులు కృషి చేయాలని తణుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరరావు అన్నారు. తణుకు పట్టణంలో మానవత సంస్థ, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం మత సామరస్యాన్ని చాటుతూ తణుకు పట్టణంలోని కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల విద్యార్థులు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈసందర్భంగా తణుకు వెంకటేశ్వర థియేటర్ సెంటర్‌లో కళాశాల విద్యార్థులు మానవహారం నిర్వహించారు. ఈసందర్భంగా ఉగ్రవాద దాడులు, మావోయిస్టు దాడుల్లో అనాథలైన పిల్లల సంరక్షణ కోసం విరాళాలు సేకరించారు. ఈకార్యక్రమంలో మానవత సంస్థ అధ్యక్షుడు ఆలపాటి సుబ్బారావు, రోటరీ క్లబ్ కార్యదర్శి జీ సుధాకర్, వైస్ ప్రిన్సిపాల్ సీహెచ్ ఏడుకొండలు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ జీ చంద్రశేఖర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు , ఓఆర్ కిషోర్ పీ శ్రీనివాసరావు, విష్ణు వర్ధన్, ఇతర అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



తణుకు వెంకటేశ్వర థియేటర్ సెంటర్‌లో మానవహారం చేస్తున్న విద్యార్థులు




**తణుకు: కులమతాలు వద్దు.. మానవత్వమే ముద్దు అంటూ మానవహారం**

కుల, మతాలకు అతీతంగా వ్యవహరిస్తూ సమాజ ప్రయోజనం కోసం అందరూ కృషి చేయాలని కోరుతూ తణుకు చిట్టూరి ఇంద్రయ్య ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు శుక్రవారం మానవహారం నిర్వహించారు. కుల మతాలు వద్దు.. మానవత్వమే ముద్దు అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆదర్శంగా వ్యవహరించిన విద్యార్థులను అభినందించారు.

12:01 pm,25th Nov 2022

**25.11.2022 & 26.11.2022**

## National Level Seminar on R-R-R




## తణుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ స్థాయి సెమినార్

తణుకు టౌన్: పట్టణంలో ఎస్సీఐఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 25, 26 తేదీలలో వ్యర్థాల నిర్వహణ, పునరుత్పత్తిపై జాతీయ స్థాయి సెమినార్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర రావు తెలిపారు. శుక్ర, శనివారాల్లో జరిగే ఈసెమినార్‌లో వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. టీ శ్రీనివాసులు, విజయవాడ పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల డీన్, అకడమిక్ అడ్మినిస్ట్రేటర్ డా. రాజేష్ సీ జంపాల, హైదరాబాద్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ ఐసీఎంఆర్ సీ డ్రగ్స్ అండ్ సేఫ్టీ సైంటిస్ట్ డా.రవీంద్రనాథ్ పాలిక తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు.

# వ్యర్థాల పునర్వినియోగంతో పర్యావరణ పరిరక్షణ

**జాతీయ స్థాయి సెమినార్‌లో వక్తలు**



సావనీర్‌ను విడుదల చేస్తున్న రవీంద్రనాథ్, రాజేష్ తదితరులు

**తణుకు, న్యూస్‌టుడే:** వ్యర్థాల పునర్వినియోగం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ శ్రీనివాసులు అన్నారు. వాణిజ్య శాస్త్ర విభాగం, ఇంటర్నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో ఐసీఎస్ఎస్ఆర్ సౌజన్యంతో స్థానిక చిట్టూరి ఇంద్రయ్య స్మారక ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో 'వ్యర్థాల నిర్వహణ.. పునరుత్పత్తి'పై జాతీయ స్థాయి సెమినార్‌ను శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. ఇతర దేశాలతో పోలిస్తే ఇక్కడ మున్సిపల్ వ్యర్థాలు ఎక్కువగా ఉంటాయన్నారు. విజయవాడ పీబీ సిద్దార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల డీన్, అకడమిక్ అడ్మినిస్ట్రేటర్ రాజేష్ సీ జంపాల మాట్లాడుతూ యూఎన్‌వో నిర్దేశించిన 17 లక్ష్యాల్లో సుస్థిరాభివృద్ధి కూడా ఒకటని పేర్కొన్నారు. హైదరాబాద్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ ఐసీఎంఆర్‌సీ డ్రగ్స్ అండ్ సేఫ్టీ సైంటిస్ట్ డాక్టర్ రవీంద్రనాథ్ పాలిక మాట్లాడుతూ అవసరానికి మించి వస్తువులను ఉపయోగించడం వల్ల పరిసరాలు పెద్ద ఎత్తున కాలుష్యం బారిన పడుతున్నాయన్నారు. అనంతరం రెడ్యూస్, రీ యూజ్, రీ సైక్లిన్ అంశంపై సావనీర్ విడుదల చేశారు. కళాశాల ప్రిన్సిపల్ ఎన్. వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఏడుకొండలు, సీపీడీసీ (కళాశాల ప్రణాళిక అభివృద్ధి మండలి) ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

Scanned with CamScanner

# వ్యర్థాలను తగ్గిస్తేనే పర్యావరణాన్ని కాపాడుకోగలం

**వైఎస్సార్ హార్టీకల్చర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ జీ శ్రీనివాసులు**



సెమినార్‌లో సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న అతిథులు

**తణుకు టౌన్:** అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాల్లో వ్యర్థ పదార్థాలను తగ్గించుకోవడం ద్వారానే పర్యావరణాన్ని పరిరక్షించుకోగలమని డాక్టర్ వైఎస్సార్ హార్టీకల్చర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ బి.శ్రీనివాస్ చెప్పారు. తణుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సామాజిక శాస్త్ర పరిశోధనా సంస్థ (ఐసీఎస్ఎస్ఆర్) ఆర్థిక సహాయంతో రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్ (ఆర్ఆర్ఆర్) అనే అంశంపై రెండు రోజుల పాటు నిర్వహించే జాతీయ స్థాయి సెమినార్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశంలో మున్సిపల్ వ్యర్థాలు అనగా ఆహార పదార్థాల వృథా ఎక్కువగా జరుగుతుండగా, అభివృద్ధి చెందిన దేశాల్లో పారిశ్రామిక వ్యర్థాలు ఎక్కువగా ఉంటున్నాయని చెప్పారు. పట్టణాలు, గ్రామాల్లో పేరుకుపోతున్న వ్యర్థాలను తగ్గించుకోవడం, పునర్వినియోగం ద్వారానే పర్యావరణాన్ని కాపాడగలమని చెప్పారు. భారతదేశం త్వరలో ప్రపంచంలోనే మూడో బలమైన ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతోందని, సుస్థిరాభివృద్ధిని సాధించాలంటే బాధ్యతాయుతమైన ఉత్పత్తి, వినియోగం కలిగివుండాలని తెలిపారు. ఐక్యరాజ్యసమితి 2030 నాటికి సుస్థిరాభివృద్ధికి సూచించిన 17 అంశాలలో పర్యావరణం కూడా ఒకటని చెప్పారు. భారతదేశంలో ప్రతి సంవత్సరం 63 వేల టన్నుల వ్యర్థాలు తయారువుతున్నాయని తెలిపారు.

**అవసరానికి మించి వాడటం వల్లే..**

ఈ కార్యక్రమంలో పాల్గొన్న హైదరాబాద్‌కు చెందిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ సైంటిస్ట్ డాక్టర్ రవీంద్రనాథ్ పాలిక మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో ప్రతి వ్యక్తీ తన అవసరానికి మించి వస్తువులను ఉపయోగించడం వల్ల వ్యర్థాలు పెరిగిపోతున్నాయన్నారు. పూర్వకాలంలో వస్తువుల పునర్వినియోగం జరిగేదని, ప్రస్తుతం పునర్వినియోగ వస్తువులు తగ్గిపోవడంతో వ్యర్థాలు పెరిగిపోతున్నాయని చెప్పారు. విజయవాడ పీబీ సిద్దార్థ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాల అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ రాజేష్ జంపాల మాట్లాడుతూ సమాజంలో పేరుకుపోతున్న వ్యర్థాల నిర్వహణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సెమినార్ కన్వీనర్ డాక్టర్ ఓఎఆర్ కిషోర్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సీహెచ్ ఏడుకొండలు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ జీ చంద్రశేఖర్‌లతో పాటు కళాశాల అధ్యాపకులు, వివిధ కళాశాలలకు చెందిన అధ్యాపకులు, పరిశోధనా విద్యార్థులు పాల్గొన్నారు.

epaper.eenadu.net

వ్యాపించి ఒక్కోసారి పేలుడు సంభవించే అవకాశం ఉంటుందన్నారు.

## అంతర పంటలతో పర్యావరణానికి మేలు

**తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే:** అంతర పంటల విధానంతో భూసారం పెరిగి పర్యావరణానికి మేలు కలుగుతుందని మార్టేరు పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త మానుకొండ శ్రీనివాస్ అన్నారు. శ్రీ చిట్టూరి ఇంద్రయ్య స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్' అనే అంశంపై నిర్వహించిన జాతీయ సదస్సు శనివారం ముగిసింది. వాణిజ్య శాస్త్ర విభాగం, ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ మాట్లాడారు. నిట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ షేక్ మహబూబ్ సుభాని మాట్లాడుతూ చెరకు, పామాయిల్ వ్యర్థాల ద్వారా వచ్చే బూడిదను సిమెంటు పరిశ్రమలో ఉపయోగిస్తే నిర్మాణాలు దృఢంగా ఉంటాయన్నారు. అలాగే కళాశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు డా సిహెచ్ కృష్ణ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కళాశాల ప్రిన్సిపల్ ఎన్ వెంకటేశ్వరరావు, కళాశాల వైస్ ప్రిన్సిపల్ సీహెచ్ ఏడుకొండలు, జి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

Date : 27/11/2022
EditionName : ANDHRA PRADESH( WEST GODAVARI )
PageNo : 05

## 28.11.2022

## Mahatma Jyothiba Pule Vardhanthi



## 01.12.2022

## World Aids Day Rally



ఆంధ్రప్రభ

# పరహిత సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో

తణుకు, ప్రభ న్యూస్ : నెహ్రూ యువకేంద్ర యువజన వ్యవహారములు మరియు క్రీడామంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు పరహిత సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ డేను చిట్టూరి ఇంద్రయ్య డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినం గురువారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి విచ్చేసి జిల్లా యువజన అధికారి దూలం కిషోర్ మాట్లాడుచూ ఎయిడ్స్ అనేది ముందుగా హెచ్ఐవి అనే వైరస్ ద్వారా ముందుగా వ్యాపిస్తుంది అని, హెచ్ఐవి అనేది రక్త మార్పిడి ద్వారా, సూదులు, బ్లేడ్స్, సురక్షితం లేని లైంగిక కలయిక వలన వ్యాపిస్తుందని, దానికి మందు లేదు అని జాగ్రత్తలు పాటించాలి అని తెలిపారు. ఎయిడ్స్ వ్యాధి సోకిన వారిని



ర్యాలీ నిర్వహిస్తున్న చిట్టూరి ఇంద్రయ్య డిగ్రీ కళాశాల విద్యార్థులు

సమాజం దూరం పెట్టకుండా ధైర్యం చెప్పాలి అన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. వెంకటేశ్వరరావు మాట్లాడుచు ఎయిడ్స్ పట్ల దేశ ప్రజలు అవగాహనా పెంచుకుంటే ఎయిడ్స్ మహమ్మారిని దేశం నుంచి తరిమి కొట్టవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో పరహిత సోషల్ సర్వీస్ ఆర్గనైజషన్ ప్రెసిడెంట్ గంధం ఉమామహేశ్వర, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఏడుకొండలు, ఐ.క్యు.ఏ.సి. కోఆర్డినేటర్ జి.చంద్రశేఖర్, ఆర్ ఆర్ సి కోఆర్డినేటర్ కె. నాగభూషణం రెడ్డి, ఎన్.ఎస్.ఎస్. ఆఫీసర్స్ కిషోర్, శ్రీనివాసరావు, నెహ్రూ యువకేంద్ర వాలంటీర్స్ సతీష్ మరియు తదితరులు పాల్గొన్నారు.


Date: 02/12/2022, Edition: West Godavari, Page: 2
Source : https://epaper.prabhanews.com/


సాక్షి

# ఎయిడ్స్‌పై అందరూ అవగాహన కలిగి ఉండాలి

**తాడేపల్లిగూడెం (టీటీసీ):** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా గుడ్ ల్యాంప్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలంటూ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రకాశ్‌బాబు గురువారం తాలూకా ఆఫీస్ సెంటర్ వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్జి కె.ప్రకాశ్‌బాబు మాట్లాడుతూ ఎయిడ్స్, హెచ్ఐవీలు పట్ల ప్రజలు అప్రమత్తతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గుడ్‌ల్యాంప్ ఆర్గనైజేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ బి.అశోక్ కుమార్, ఆర్‌వీడీఎస్ సీఎస్‌సీ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ బి.చిన్నరాజు, ఏరియా ఆసుపత్రి సిబ్బంది, ఆదిత్య కళాశాల విద్యార్థులు, పీఆర్‌టీ మధుసూధనరెడ్డిలు పాల్గొన్నారు.

**భవిత సెంటర్‌లో....**

స్థానిక సుబ్బారావుపేట భవిత సెంటర్ విద్యార్థులచే లయన్స్‌క్లబ్ ఆఫ్ డైమండ్స్ మాజీ అధ్యక్షుడు పేరిచర్ల మురళీకృష్ణంరాజు, వశిష్ట లియో క్లబ్ ఆధ్వర్యంలో ఐదో వార్డులో ఎయిడ్స్, నివారణ మార్గాలు, జాగ్రత్తలు అంశాలపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భవిత సెంటర్ నిర్వాహకుడు బాల ఈశ్వరయ్య, లియో క్లబ్ కార్యదర్శి సంపత్, బాల శివ, సుబ్బు, సచివాలయం మహిళా పోలీస్ ప్రశాంతి, కుమారి, ఆదిలక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**తాడేపల్లిగూడెం (టీటీసీ):** కోవిడ్ కారణంగా అంతర్జాతీయ పరిస్థితులు వల్ల ఎయిడ్స్ వ్యాధిని నిర్లక్ష్యం చేశారని వ్యాధి మరలా ప్రమాదకర స్థితిలో ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జనతా డా.ఎల్ఎస్‌వీ నాగేశ్వరరావు, ఎల్ఐసీ విశ్రాంత ఉద్యోగి గరికపాటి బావయ్య శర్మలు అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా లయన్స్‌క్లబ్ ఆఫ్ తాడేపల్లిగూడెం అధ్యక్షుడు సన్నిధి సూర్యనారాయణ మూర్తి అధ్యక్షతన ఎయిడ్స్ వ్యాధి, నివారణ మార్గాలపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జాయింట్ సెక్రటరీ చిన్నం మణీంద్ర, కోశాధికారి జగదీష్, పద్మా వెంకటేశ్వరరావు, టీవీపీ విశ్వేశ్వరరావు, పి.త్రిమూర్తులు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

**కళాశాల విద్యార్థులతో ఘనంగా ఎయిడ్స్ ర్యాలీ**

**పెంటపాడు :** మండలంలోని పెంటపాడు డీఆర్ గోయంకా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లెఫ్టినెంట్ ప్రేమ్‌సాగర్, విజయ్‌బాబు, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ సిబ్బంది పాల్గొన్నారు.

**ఎయిడ్స్ రహిత సమాజాన్ని నెలకొల్పాలి**

**తణుకు అర్బన్:** ఎయిడ్స్ రహిత సమాజాన్ని నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా గురువారం తణుకు జిల్లా కేంద్ర ఆస్పత్రిలోని ఏఆర్టీ సెంటర్ వైద్యాధికారి డా. సుంకవల్లి రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన ర్యాలీకి తమ్మయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎయిడ్స్ వ్యాధిపట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని, అవగాహన ఏర్పరచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షుడు డా. దాట్ల సుందరరామరాజు, వైద్యులు డా. బి.దుర్గా మహేశ్వరరావు, డా.బంగారు రవిరాజు, ఐఎంఏ వైద్యులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, ఆస్పత్రి వైద్యులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



గుడ్ ల్యాంప్ ఆర్గనైజేషన్ ర్యాలీని ప్రారంభిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రకాశ్‌బాబు దృశ్యం



తణుకులో ఎయిడ్స్ డే ర్యాలీలో మాట్లాడుతున్న గుబ్బల తమ్మయ్య. చిత్రంలో వైద్యులు

**ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులపై వివక్ష చూపరాదు...**

**తణుకు అర్బన్ :** ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులపట్ల వివక్ష చూపరాదని రెండవ అదనపు జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ ఏవీ నాగరాజు అన్నారు. ఎయిడ్స్ డే సందర్భంగా తణుకు జిల్లా కేంద్ర ఆస్పత్రిలోని ఏఆర్టీ సెంటర్‌లో గురువారం న్యాయమూర్తి అధ్యక్షతన న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ఎయిడ్స్ అంటువ్యాధి కాదని, వ్యాధిబారినపడ్డ వారిని సమానత్వంతో చూడాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్టీ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ సుంకవల్లి రామకృష్ణ, ఎంఎల్ఎస్‌సీ మెంబరు కొారు వెంకటేశ్వర్లు, రోగులు, ఆస్పత్రి ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

**ఎయిడ్స్, హెచ్ఐవీ పట్ల అవగాహనతో మెలగాలి**

**తణుకు టౌన్ :** ఎయిడ్స్, హెచ్ఐవీ పట్ల యువత అవగాహనతో మెలగాలని నెహ్రూ యువకేంద్రం జిల్లా కోఆర్డినేటర్ దూలం కిషోర్ చెప్పారు. అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా తణుకు ఎస్‌సీఐఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్, ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సీహెచ్ ఏడుకొండలు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ జీ చంద్రశేఖర్, రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డా. నాగభూషణ్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా. టీఏ కిషోర్, శ్రీనివాసరావు, ఇతర అధ్యాపక సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

**మహిళా కళాశాల ఆధ్వర్యంలో...**

అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా తణుకు ఎస్‌కెఎస్‌డీ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, ఎన్‌సీసీ కేడెట్ల ఆధ్వర్యంలో పట్టణంలో భారీ అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ చిట్టూరి సత్య ఉషారాణి, ఏవో డా.డీ సుబ్బారావు, ఎన్‌సీసీ ఆఫీసర్ లెఫ్టినెంట్ యూ లక్ష్మీసుందరిబాయి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు జీ రమ్య, సీహెచ్ రమేష్ బాబు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్‌సీసీ కేడెట్‌లు పాల్గొన్నారు.

**ఇరగవరంలో :** మండలంలోని ఇరగవరం పీహెచ్‌సీ పరిధిలో గురువారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా డా. లక్ష్మి క్రాంతి రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. వై.మౌనిక, వైద్యాధికారులు సిహెచ్‌వో డివిఎస్ రామరాజు, సూపర్‌వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


Date: 02/12/2022, Edition: West Godavari(Tadepalligudem), Page: 11
Source : https://epaper.sakshi.com/

## 06.12.2022

## Dr.B.R.Ambedkar Vardhanthi




## 07.12.2022

## Awareness program on Child Marriages



# 03.01.2023

## National Women Teachers Day




# సావిత్రిబాయికి ఘన నివాళి

**తణుకు, వేల్పూరు, తణుకు గ్రామీణం, అత్తిలి, పెంటపాడు, న్యూస్‌టుడే:** దళిత, బహుజన వర్గాల్లో విజ్ఞానం పెంపొందించడానికి నిరంతరం కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పులే అని ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (సేవాస్తంభ్) జిల్లా అధ్యక్షుడు బొడ్డు విక్టర్‌బాబు అన్నారు. సావిత్రిబాయి పులే జయంతి సందర్భంగా సేవాస్తంభ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పెద్ద వంతెన సమీపంలో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ మాజీ కౌన్సిలర్ పెరవలి రామకృష్ణ, సేవాస్తంభ్ జిల్లా కార్యదర్శి సుకుమార్, ఉపాధ్యక్షుడు నేల... పాల్గొన్నారు. ● చిట్టూరి ఇంద్రయ్య స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పులే చిత్ర పటానికి ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ● తణుకు నియో...



పెంటపాడు : పులే చిత్రపటం వద్ద ప్రిన్సిపల్ శ్యాంబాబు తదితరులు

...జకవర్గ కాంగ్రెస్ ఆధ్వర్యంలో టీటీడీ కల్యాణ మండపం వద్ద పులే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కడలి రామారావు, దిర్శిపో రామకృష్ణ, సాయి, చుక్కాకుల వరలక్ష్మి, పప్పు కాశీ తదితరులు పాల్గొన్నారు. ● అత్తిలిలో నిర్వహించిన కార్యక్ర...లో సర్పంచి గంటా విజేత నాగరాజు, ఎంపీపీ ... సూర్యనారాయణ, అత్తిలి మండల తెదేపా ...క్షుడు ఆనాల ఆదినారాయణ, మాజీ ఏఎంసీ ...న్ దాసం బాల్జీ, ఏఎంసీ ఛైర్మన్ భరణీ ప్రసాద్.

**Sakshi Paper**

---

● తణుకు: స్త్రీలు విద్యావంతులు కావాలని సావిత్రీబాయి పూలే ఎంతగానో పోరాడారని చిట్టూరి ఇంద్రయ్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. వెంకటేశ్వరరావు అన్నారు. పూలే జయంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సంస్కారం కూడా నేర్చుకోవాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ సీహెచ్.ఏడుకొండలు, ఐక్యూ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, కనక మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**Andhra Jyoti Paper**

# 24.01.2023

## National Girl Child Day




# 25.01.2023

## RANGOLI COMPETITIONS ON THE EVE OF REPUBLIC DAY



## 25.01.2023

## National Voters Day




# దేశ భవితను మార్చే శక్తి ఓటు

**పెంటపాడు, తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే‌న్యూస్‌టుడే:** ఓటు వజ్రాయుధమని, ఆ హక్కును అర్హులందరూ సద్వినియోగం చేసుకుని దేశ భవితవ్యాన్ని నిలబెట్టుకోవాలని తహశీల్దార్ శేషగిరి అన్నారు. పెంటపాడు డీఆర్ గోయెంకా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ ఎం.శ్యాంబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శేషగిరి మాట్లాడుతూ ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించారు. ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సీనియర్ ఓటర్లను సత్కరించారు. బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు రెడ్డి సూరిబాబు, ఉప సర్పంచి ప్రసాద్‌రెడ్డి, ఎంఈవో ఎం.శ్రీనివాస్, ఈవోపీఆర్డీ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి అనిల్‌కుమార్, నల్లిమిల్లి విజయ్‌ఆనంద్‌రెడ్డి, తాడేపల్లి ఈశ్వరరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ★ పెంటపాడు మండలంలోని ఆయా గ్రామాల పంచాయతీ కార్యాలయాల వద్ద జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. సీనియర్ ఓటర్లను సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యుడు, గ్రామపెద్దలు పాల్గొన్నారు. ★ ఓటుకు దేశ భవితను మార్చే శక్తి ఉందని, ప్రతి ఒక్కరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని తణుకు తహశీల్దార్ పీఎన్‌డీ ప్రసాద్ అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఇక్కడి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు వ్యాస రచన, వివిధ రకాల పోటీలు నిర్వహించారు. ఎస్కేఎస్‌డీ... ఎస్వీఐఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ ప్రభుత్వ కళాశాలకు చెందిన విద్యార్థినులు టి. శిరీష, వి.అపర్ణ, జె.భాగ్యవతి తొలి మూడుస్థానాల్లో నిలిచారు. వారికి తహశీల్దార్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టీఎస్ మూర్తి, సిబ్బంది పాల్గొన్నారు. ★ తణుకు ఎస్వీఐఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు పలు క్రీడా, ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు ఎం. కృష్ణసాయి తదితరులు అభినందించారు.



తణుకు: ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు



గోయెంకా డిగ్రీ కళాశాలలో సీనియర్ ఓటర్లకు సన్మానం

**హౌసింగ్‌బోర్డు(తాడేపల్లిగూడెం పట్టణం), న్యూస్‌టుడే:** తాడేపల్లిగూడెం పట్టణంలోని 34వ వార్డు సచివాలయంలో ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని విశ్రాంత ఉపాధ్యాయుడు పంచికర్ల చలపతిరావును ఘనంగా సన్మానించారు. వార్డు ఇన్‌చార్జి పట్టి సోమేశ్వరరావు, శ్రీనివాస్, లక్ష్మి పాల్గొన్నారు.

## 26.01.2023

## Republic Day





## 21.02.2023

## Antarjateeya Matru Bhasha Dinotsavam



**07.03.2023**

## International Womens Day




కొండ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

**తణుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో....**

తణుకులోని ఎస్కేఎస్డీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహిళా సాధికార విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో న్యాయవాది కరణ్మయి, లయన్స్ క్లబ్ సభ్యురాలు ఎం నాగజ్యోతిలు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సీహెచ్ ఏడుకొండలు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ జీ చంద్రశేఖర్, అధ్యాపకులు డీ కనకమహాలక్ష్మి, ఎం రజని, ఏ మారుతీదేవి చౌదరి, పీసీహెచ్ దేవి, జీ ఇందిరా కుమారి, బీఎల్ఎస్ పద్మశ్రీ, జీ కమల, బీ శిరీషా, పీ సునీత పాల్గొన్నారు.

**మారుతీ కళాశాలలో ...**

తణుకులోని శ్రీ మారుతీ డిగ్రీ కళాశాలలో మహిళా దినోత్సవ వేడకలు, హోలీ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో లయన్స్ జిల్లా సేవా కార్యక్రమాల కోఆర్డినేటర్, వైఎస్సార్సీపీ నాయకురాలు వావిలాల సరళాదేవి ముఖ్యఅతిథిగా

# విద్యతోనే ఆర్థిక స్వావలంబన

**పెంటపాడు, తణుకు, తాడేపల్లి గూడెం అర్బన్, న్యూస్‌టుడే :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం పెంటపాడు పంచాయతీ కార్యాలయం మండల న్యాయ సేవ కమిటీ ఆధ్వర్యంలో మహిళా చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ముఖ్య అతిథిగా తాడేపల్లి గూడెం కోర్టు సీనియర్ సివిల్ జడ్జి ప్రకాశ్‌బాబు పాల్గొని మహిళా చట్టాలు, హక్కులపై మాట్లాడారు. పురుషులతో పాటు మహిళలకు సమాన హక్కులు ఉన్నాయన్నారు. తహసీల్దార్ శేషగిరి, ఎంపీడీవో దామోదరరావు, జట్లపాలెం సర్పంచి ఖండవల్లి మ[redacted] ఎసీసం లక్ష్మీ, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పా[redacted]బాబు ఆధ్వర్యంలో [redacted] అధ్యాపకు[redacted]చారు. ★ మహిళలు విద్య ద్వారానే ఆర్థిక స్వావలంబన సాధించగలరని చిట్టూరి ఇంద్రయ్య ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు అన్నారు. మహిళా సాధికారిత విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిర్భయ, దిశ చట్టాలపై అవగాహన కల్పించారు.





పెంటపాడు: మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి ప్రకాశ్‌బాబు ✦ తాడేపల్లిగూడెం : విద్యార్థినులకు సైకిళ్లు అందిస్తున్న క్లబ్ సభ్యులు

విద్యార్థినులకు చిత్రలేఖనం, పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ★ తాడేపల్లిగూడెం బాలికోన్నత పాఠశాలలో డైమండ్స్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డీవైఈవో రవీంద్ర భారతి కార్యక్రమం నిర్వహించారు. నిరుపేద విద్యార్థినులకు క్లబ్ సహకారంతో ఉచితంగా సైకిళ్లు అందజేశారు. ★ తణుకు మారుతీ డిగ్రీ కళాశాలలో చేనేత కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ వావిలాల సరళాదేవి మాట్లాడారు. అధ్యాపకులు ఆమెను ఘనంగా సన్మానించారు. ★ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వేడుకలను వంగూరి హనుమంతురావు అధ్యక్షతన నిర్వహించారు. రాయూసం రాజ్యలక్ష్మి సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపల్ భమిడి కమలాదేవి, విశ్రాంత కళాశాల ప్రిన్సిపల్ సంకు మనోరమలను సన్మానించారు.

## 15.03.2023

## International Consumers Day




# ఆన్‌లైన్‌లో వస్తువుల కొనుగోలుపై అప్రమత్తత అవసరం

**తణుకు, న్యూస్‌టుడే:** ఆన్‌లైన్‌లో వస్తువులు కొనుగోలు చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని కళాశాల ప్రిన్సిపల్ ఎన్. వెంకటేశ్వరరావు అన్నారు. అంతర్జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని క్లబ్ కన్వీనర్ మారుతీదేవి అధ్యక్షతన బుధవారం శ్రీ చిట్టూరి ఇంద్రయ్య స్మారక ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. వ్యాపారులు వినియోగదారులను ఏ విధంగా మోసం చేస్తున్నారు. నాణ్యతలేని వస్తువుల వినియోగం వల్ల కలిగే నష్టాలు వివరించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఏడుకొండలు, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ జి. చంద్రశేఖర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**16.03.2023**

**Sri Potti Sreeramulu Jayanthi**



**13.04.2023**

**Dr.B.R.Ambedkar Jayanthi**



13.04.2023

## Awareness Program on Oldage People

